# చూడరనాన్న లోకం

రచన :
యన్నంరెడ్డి వెంకటరెడ్డి.

ఆ రోజు ఆదివారం కావడం వల్ల పెద్ద రిలీఫ్ దొరికినట్టయింది-శేషుకు! ఆఫీసులో ఉన్నంత సేపూ ఫైళ్ళతో సతమతమయి 'ఎప్పుడు రిలీఫు దొరుకు తుందా' అని ఎదురు తెన్నులు చూడడం కద్దు. ఆరోజు సినిమాకు వెళ్ళడం పరిపాటు, పేకాడం రివాజు :

ఎందుకో, సినిమాకి వెళ్ళ బుద్ధి కావడం లేదు. పేకాడబుద్ధి కావడం లేదు.

శేషు పల్లె ప్రాంతంలో పుట్టి పెరిగేడు కనుక పొలాలంటే యిష్టం!

పచ్చని పొలలను చూడడానికి బయల్దేరాడు, టీ కోసం హోటల్‌కి దారి తీసేడు.

టీకి ఆర్డరిచ్చేడు. ఆ ప్రక్కనే వున్న పేపరు తిరగేసేడు 'పట్ట పగలు బ్యాంకు దోపిడి' పెద్ద పెద్ద హెడ్డింగ్స్‌తో మూడు కాలంల భారతం వ్రాసింది—యిలాంటి ఆలోచనలు శేషుని చుట్టు ముట్టగా, గట్టిగా నవ్వులు విన్పించేయి.

ఆ మూల టేబిల్ దగ్గర నలుగురు ధృడ కాయలు 'ఊతప్ప' తింటున్నారు. తింటూ మాట్లాడుకుంటూ. జోక్స్ వేసుకుంటూ— నవ్వుకుంటున్నారు :

ఆదో విధంగా నవ్వుకున్నాడు శేషు! ఇంతలో టీ తీసుకున్నాడు.

కాళ్ళు సాగదీసుకుంటూ ఊరు చివరకంటూ నడిచేడు.

పచ్చని పొలాలు గాలికి రిమ్అని వింత సవ్వడులు చేస్తోన్నాయి.

ఆ 'ఈనిన' వరిచేలు వంగి ఊగుతోంటే— వెన్నొంచి నమస్కరించి నట్టుంది.

ఈ చక్కని ప్రకృతి ఏ చిత్రకారుని కుంచెకో తగిలితే ఎంత బాగుండును. అనిపించింది శేషుకు.

అలా తెలియకుండానే కాలం గడిచి పోయింది. టైం చూసేడు. మూడు ఇరవై. ఒక్క నిట్టూర్పు విడుస్తు కూర్చున్న చోటు నుండి లేచేడు. దుమ్ముదులుపుకుని, నగరంలోకి నడక సాగించేడు.

ఓ పాతిక ముప్పై గజాల దూరంలో ఇందాక కనిపించిన నలుగురు ఘర్షణ పడుతున్నారు. అందులో ఒకడిని ముగ్గురు బాదేస్తున్నారు. ఇంతలో ఎంత మార్పు?

శేషు అక్కడికి చేరుకునే లోగానే జనం పోగయ్యేరు.

వాళ్ళు చేసే ఫైటింగ్ జనానికి వీనుల విందులా వుంది. సినిమాలో లాగ ఈలలు వేస్తున్నారు- కేకలు వేస్తున్నారు. కానీ వాళ్ళను ఎవ్వరూ అడ్డుకున్న పాపాన పోలేదు.

"అమ్మో... అయ్యో ...చచ్చిపోయాను బాబోయ్ ... అంటూ తన్నులు తిన్నవాడు గగ్గోలు పెడుతున్నాడు. కానీ, రోడ్డు మీద గుమి కూడిన వారి ఆనందోత్సవాలతో వేసే కేకల ముందు, ఈలల ముందు వాడి ఏడుపు అరణ్య రోదన మయింది-అంత జనం ముందు.

"ఏమయ్యా? ఇంత మందిమున్నాం! వాళ్ళను విడదీయడ మటుంచి, కేకలేస్తారేం"- వెన్న గుండె.

"అవును..." ఓ జాలిగుండె బలపరచింది.

"చాల్చాల్లేవయ్యా మా చెప్పొచ్చేవ్"



ఎల్లప్పుడూ...

ఒలింపిక్

బ్లూబర్డ్ బనియన్లనే

ఉపయోగించండి.

: తయారించువారు :

ఒలింపిక్ నిట్టింగ్ కంపెని, తిరుపూరు-638604.


ఇద్దర్నీ కొట్టిపారేస్తు ఓ కరుకు కంఠం.

"వాళ్ళొసి మనకెందుకు? వాళ్ళెందుకు కుమ్ములాడు కుంటున్నారో మన కెందుకేటి" ఓ రైతు కుమారుడు.

"వాళ్ళొసి మన కెందుకన్నా వోడివి, ఇక్కడ ఎందుకు నిల్చున్నావ్" గర్వంగా సడేత వేసేడు ఓ బడేసాబు.

వీళ్ళందరిని అవతలకి నెట్టి నలుగురైదురు యువకులు ముందు కొచ్చేరు.

"బాబూ...సంపేత్తున్నారు బాబూ..." అంటూ వాళ్ళ కాళ్ళు చుట్టేసేడు తన్నులు తిన్నవాడు.

"అసలేమైంది చెప్పు..." అడిగేరు. "మరి నాకు సాయం చేత్తారా?" ఆశగా అడిగేడు. "సరే! చేస్తాం సరేనా" హామీ మీద హామీ యిస్తు అన్నారు.

"నేను వాడికి యాభై రూపాయ లివ్వాలి:- తీసుకొని సంవత్సరం దాటింది. నేను అడుక్కు తినే స్థితికి వొచ్చేను, ఇక అప్పు ఎట్టా తీరుస్తాను-యిక తీర్చలేను. మీరే దయ చూడ్డాలి:

"అయితే ఒక పని చెయ్యి. వీళ్ళందరినీ డబ్బులడుక్కో- ఎవరికి తోచిన సాయం వారు చేస్తారు" అని డిగ్నిటీ కోసం రూపాయి అతని చేతిలో ఉంచేడా కుర్రోడు.

మిగతవారు తలా పావలా, అర్ధ యిచ్చి వెళ్ళి పోయేరు.

శేషు యిదంతా గమనించేడు. 13వ నెంబరు బస్ కోసం వెయిట్ చేసేడు. గతం అంతా అగమ్య గోచరంగా వుంది. బస్సాంచింది ఎక్కేడు ఎల్లమ్మతోట దగ్గరదిగి, హోటల్ కేసి నడిచేడు. ఆశ్చర్య పోయేడు! ఇందాక తను చూసిన నలుగురు అక్కడ చేరి కబుర్లు చెప్పు కుంటున్నారు, ఎప్పటిలో తన్నులు తిన్నవాడి డ్రస్ మారిపోయింది. అందరి ముందూ చికెన్ ప్లేట్లున్నాయి. రేపటి ప్రోగ్రాం ఆలోచించు కుంటున్నట్టున్నారు. రేడియోలో—'చూడర నాన్నాలోకం, యిదేర నాన్నాలోకం' పాట విన్పిస్తోంది. విశేషించి చేసేదిలేక నవ్వుకున్నాడు శేషు!

★

